ప్రజాకవి కాళోజీకి ఘన నివాళి

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి, తెలంగాణ భాషా దినోత్సవాన్ని సోమవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కాళోజీ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాల సాధనకు పాటుపడాలని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కాగా, దేవరుప్పుల లోని ప్రశాంతి విద్యానికేతన్ విద్యార్థులు కాళోజీకి అక్షర మాలతో వినూత్నంగా నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్


జనగామ: 11వ వార్డులో నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ రమ, నాయకులు


బచ్చన్నపేట: కాళోజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


జనగామ: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకుడు రాజుగౌడ్ తదితరులు


జనగామ రూరల్: పట్టణంలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


పాలకుర్తిటౌన్: నివాళులర్పిస్తున్న పోతన సాహితీ కళావేదిక అధ్యక్షుడు బుజేందర్, సభ్యులు


దేవరుప్పుల: కాళోజీకి అక్షర మాలతో నివాళులర్పిస్తున్న ప్రశాంతి విద్యానికేతన్ విద్యార్థులు


స్టేషన్‌ఘన్‌పూర్: కాళోజీ చిత్రపటానికి నివాళులుర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య తదితరులు


స్టేషన్‌ఘన్‌పూర్: ఛాగల్లు జెడ్పీఎస్ఎస్‌లో..


జఫర్‌గఢ్‌లోని మోడల్ స్కూల్‌లో ..

క్లుప్తంగా

టీపీసీసీ చీఫ్‌ను కలిసిన నాయకులు


టీపీసీసీ చీఫ్‌తో రాజిరెడ్డి

జనగామ/బచ్చన్నపేట/రఘునాథపల్లి/కొడకండ్ల: టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌ను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికారి ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి, పలువురు నాయకులు సోమవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో నాయకులు వేమెళ్ల సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, కంచె రాములు, నాగపురి కిరణ్ కుమార్‌గౌడ్, బొనాసి క్రాంతికుమార్, దిలీప్‌రెడ్డి, సంపత్, దేశగాని నాగరాజుగౌడ్, గిరగాని క్రాంతికుమార్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

దేవరుప్పుల: ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని ఆ పార్టీ నాయకుడు బిట్ల బాబు ఆధ్వర్యంలో నాయకులు కలిశారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం వారిద్దరిని కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. మొలుగూరి రమేశ్, మొగుళ్ళ కుమార్ గౌడ్, వి.ఆర్.ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ యాకయ్య, గొడిశాలరాజు, సలేంద్ర, శ్రీను యాదవ్ ఉన్నారు.

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి

పాలకుర్తి టౌన్: నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య తదితరులు ఉన్నారు.

సెల్‌ఫోన్ పోతే చింతించకండి..



జనగామ: సెల్‌ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని.. తక్షణమే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి ప్రజలకు సూచించారు. సోమవారం జనగామ జిల్లా పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న మొబైళ్ల ఆచూకీ కనుగొని స్వాధీనం చేసుకున్న వాటిని యజమానులకు ఆయన అందజేశారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌నందు బ్లాక్ చేసి, సంబంధిత పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

జఫర్‌గఢ్: రుణమాఫీ కాని రైతులందరికీ వెంటనే మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాపర్తి సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్‌లోని బ్యాంక్ అఫ్ బరోడా జఫర్‌గఢ్ బ్రాంచ్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బ్రాంచ్ మేనేజర్‌కు అందజేశారు. సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, నాయకులు వేల్పుల పెద్ద రాములు, చిన్న రాములు, యాదగిరి, రాజు, సోమయ్య, వెంకటమ్మ, సంపత్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో రోగనిరోధక శక్తి



బచ్చన్నపేట: పౌష్టికాహారంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ కవిత అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా పోషకాహార ప్రదర్శన, కథల పుస్తకాలను వింటూ చదవడం, బాలామృతం, బాలామృతం ప్లస్‌పై అవగాహన కల్పించారు. పిల్లలు తల్లులు తప్పక పోషక పదార్థాలను తీసుకోవాలని సూచించారు. కార్యదర్శి రమేష్, హెచ్ఎం బాలమల్లయ్య, అనిల్, ఏడబ్ల్యూటి కనకమ్మ, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

పరామర్శ

దేవరుప్పుల: మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం పరామర్శించారు. కడవెండి, దేవునిగుట్టతండాలో మృతిచెందిన మాజీ సర్పంచ్ కొమ్మగల్ల ఎల్లయ్య, సుడిగల నర్సయ్య, రజనీకుమార్ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే పదవికి కడియం రాజీనామా చేయాలి

● మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం.. నిబద్ధత ఉంటే కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. బీఆర్ఎస్ పార్టీ స్థానిక కార్యాలయంలో సోమవా రం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీలోకి మారిన ఎమ్మెల్యేలకు ఇతర రాష్ట్రాల్లో సుప్రీంకోర్టు ఆరేళ్లపాటు అనర్హత వేటు వేసిన విషయాన్ని గుర్తు చేశా రు. తెలంగాణ స్పీకర్ గతంలో చెప్పిన విధంగా రాజకీయ పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు, కార్యకర్తల కృషితో ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి బీఆర్ఎస్‌కు నమ్మకద్రోహం చేశారని, అభివృద్ధి కో సమే పార్టీ మారానని చెపుతున్న ఆయన ఒక్క పైసె పనికూడా చేయలేదని విమర్శించారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో తండ్రీబిడ్డ ఎమ్మెల్యే, ఎంపీ అయ్యారని, ఇక్కడ నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మాజీ జెడ్పీటీసీ రవి, మాజీ సర్పంచ్ సురేష్‌కుమార్, ఎల్.చిరంజీవి, ప్రసాద్, శంకర్ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి


మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

జనగామ రూరల్: కార్యకర్తలు ప్రతి బూత్‌లో 200 సభ్యత్వాలు చేపట్టి బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పట్టణంలోని జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి అధ్యక్షతన పార్టీ సభ్యత్వం నామోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలోనే అతిపెద్ద సభ్యతం కలిగిన పార్టీ బీజేపీ అని, రాష్ట్రంలో 50 లక్షల సభ్యతం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుపొంది సత్తా చాటాలని పిలుపునిచ్చారు. జిల్లా కన్వీనర్ కొంతం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేవీఎల్ఎన్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, ఉడుగుల రమేష్, రామ్మోహన్‌రెడ్డి, సౌడ రమేశ్, దుబ్బ రాజశేఖర్, కౌన్సిలర్ హరిశ్చంద్ర గుప్త, పట్టణ అధ్యక్షుడు అనిల్ గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు


బచ్చన్నపేట: పూజలో పాల్గొన్న భక్తులు



స్టేషన్‌ఘన్‌పూర్: అన్నదాతలతో ఏసీపీ భీమ్‌శర్మ

బచ్చన్నపేట/చిల్పూరు/స్టేషన్‌ఘన్‌పూర్/దేవరుప్పుల/జఫర్‌గఢ్: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వినాయక మండపాల వద్ద విఘ్నేశ్వరుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలను పురస్కరించుకుని మండపాల వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాగా, స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని శివునిపల్లిలో బరోడా బ్యాంకు వద్ద శ్రీ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద స్థానిక ఏసీపీ ఆర్.భీమ్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు. దేవరుప్పుల మండల కేంద్రం చౌరస్తాలోని గణేశ్ నవరాత్రోత్సవాల మండపం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పాలకుర్తి గుడి చౌరస్తాలో మండపం వద్ద తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై లింగారెడ్డి ప్రారంభించి మాట్లాడారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్, ఖిలాషాపూర్ కస్తూర్బా వసతి గృహాల్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. మోడల్ స్కూల్‌లో 245 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు పర్యవేక్షించారు. అలాగే కస్తూర్బాలో 170 మంది బాలికలను పరీక్షించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ కమల్‌హసన్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఎస్ఓ ఎం సునీత, పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, సీహెచ్ఓ రామ్‌కిషన్, హెల్త్ అసిస్టెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, పండారి పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న రవికుమార్ తదితరులు

జఫర్‌గఢ్: స్వేరోస్ ఆధ్వర్యంలో మండలంలోని తిడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన కుందూరు సుధాకర్‌రెడ్డి, మనోహరస్వామితో పాటు పాఠశాలల, అంగన్‌వాడీ టీచర్లను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రజా పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి రవికుమార్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం ఉందన్నారు. అనంతరం పాఠశాలలో కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు మాదారపు విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల డిమాండ్లను నెరవేర్చాలి


నర్మెట: జెండా ఆవిష్కరణలో నాయకులు

నర్మెట/రఘునాథపల్లి: గిరిజనుల ప్రధానమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణం నెరవేర్చాలని సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేందర్ అన్నారు. సేవాలాల్ సేన 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్మెట మండలకేంద్రం చౌరస్తాలో, రఘునాథపల్లి మండలంలోని గోపాల స్వామితండాలో సేవాలాల్‌సేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో బంజారా భవన్ ఏర్పాటు, గిజనులకు మంత్రి పదవి, గిరిజన మైదాన ప్రాంతాల్లో మిని ఐటీడీఏ ఏర్పాటు చేయాలని లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని అన్నారు. కార్యక్రమాల్లో నాయకులు, బానోత్ విజయ్‌కుమార్‌నాయక్, ఉపాధ్యక్షుడు బానోత్ నవీన్‌నాయక్, కోయల్‌గాడ్ పీఠాధిపతి రమేశ్ మహారాజ్, బానోత్ రమేశ్ , సుమన్, అశోక్, రాజునాయక్, భిక్షపతి, అమ్రు, జయరాం, ప్రవీణ్, కాలురాం, రాజు నాయక్, బాలు, భగ్యా, సురేష్, యాకూబ్, రాజు, పవన్, సురేష్ పాల్గొన్నారు.

గిరిజనులకు సముచిత స్థానం కల్పించాలి

తరిగొప్పుల: ప్రభుత్వం బంజారాలను గౌరవించి మంత్రి పదవి కేటాయించి, నామినేటెడ్ పదవుల్లో సముచితన స్థానం కల్పించాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు అల్పతి నాయక్ డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం మండలకేంద్రంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని తహసీల్దార్ నాగేశ్వరచారికి అందజేశారు. సేవాలాల్ రైతు సేన జిల్లా అధ్యక్షుడు ముడావత్ రాజు నాయక్, అజ్మీర కిషన్ నాయక్, ప్రవీణ్ నాయక్, సుమన్, ధనుష్, జాను, జుమ్లాల్ నాయక్, యాదయ్య, పూల్‌సింగ్, తిరుపతి, రవి, టోలియా, రాజేందర్, పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: గిరిజనుల అభ్యున్నతి కోసం పాలకవర్గాలు ఇచ్చిన హామీలను సత్వరమే అమలు చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధారావత్ శంకర్‌నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ధరావత్‌తండాలో దేవరుప్పుల మండల కమిటీ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరించి మాట్లాడారు. మండల ప్రతినిధులు స్వామినాయక్, బిక్కు, కున్సోత్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ గేమా, వాంకుడోత్ దేవా, దరావత్ రవీందర్, మూడ అన్వేష్, బిచ్చా పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: మండలంలోని పలు తండాల్లో సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రవీణ్ నాయక్, బానోత్ కిషన్ నాయక్, కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన పద్మశాలీలు



రఘునాథపల్లి: హైదరాబాద్‌లోని లలిత కళాతోరణంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించిన సందర్భంగా నిర్వహించిన సభకు సోమవారం మండలంలోని పద్మశాలీలు ఆర్టీసీ బస్సులలో తరలి వెళ్లారు. సంఘం రాష్ట్ర నాయకుడు రాపోలు రామ్మూర్తి, మండల అధ్యక్షుడు కరిమికొండ వెంకటేశ్వర్లు, చింతకింది కృష్ణమూర్తి, అశోక్, మధు, లక్ష్మీనారాయణ, అశోక్ తదితరులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

బచ్చన్నపేట: హైదరాబాద్ నాంపల్లి వద్ద సోమవారం నిర్వహించిన చేనేత భారీ బహిరంగ సభకు పద్మశాలీ సంఘం నాయకులు అధిక సంఖ్యలో తరవెళ్లారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, గుర్రపు బాల్‌రాజు, బేతి విమల కృష్ణమూర్తి, నాగేశ్, కేశవులు ఉన్నారు.

ఎన్నిక

రఘునాథపల్లి: మండలంలోని పలు గ్రామాలకు చెందిన విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంఘాల అధ్యక్షులు సోమవారం మండలంలోని ఖిలాషాపూర్‌లో సమావేశమై నూతన మండల అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామాల పాల ఉత్పత్తిదారుల సంఘాల అధ్యక్షులందరూ సమష్టిగా ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన గడ్డం అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అంజయ్యను శాలువాతో సత్కరించారు. చాట్ల శ్రీనివాస్, గాదె సుదర్శన్, శౌరెడ్డి, రాంరెడ్డి, నూనె మల్లేష్, మహేందర్, మల్లయ్య, నాగరాజు, బండ్ల రాజు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా కుమారస్వామి

స్టేషన్‌ఘన్‌పూర్: విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన పాడిరైతు గుర్రపు కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయ డెయిరీకి చెందిన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సొసైటీల సమావేశాన్ని స్థానిక పాలశీతలీకరణ కేంద్రంలో సోమవారం నిర్వహించారు. విజయడెయిరీ పాల ఉత్పత్తిదారుల సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా గుర్రపు కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా ఇప్పగూడేనికికు చెందిన జి.వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా జిట్టిగూడెంకు చెందిన భూక్య లాలును ఎన్నుకున్నారు.

ఘన్‌పూర్ కార్యదర్శిగా లింగయ్య


స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఛాగల్లు గ్రామ పంచాయతీ గ్రేడ్–2 కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్.లింగయ్య డిప్యుటేషన్‌పై కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ఇటీవల స్టేషన్‌ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఈమేరకు ఎంపీడీఓ విజయశ్రీ ఆదేశాల మేరకు లింగయ్య సోమవారం ఘన్‌పూర్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. కాగా, ప్రస్తుతం ఘన్‌పూర్ కార్యదర్శిగా పనిచేస్తున్న సత్యనారాయణను ఛాగల్లుకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసేలా శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యపై దృష్టి సారిస్తామన్నారు.

సంక్షిప్త సమాచారం

కంటి వైద్యశిబిరం

బచ్చన్నపేట: మండలంలోని లింగంపల్లిలో బీఆర్ఎస్ యువనేత కుందెన బాలరాజు ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. కాగా, సిద్ధిపేట ఎల్వీప్రసాద్ ఆస్పత్రి వారు వందమందికి కంటి పరీక్షలు నిర్వహించారు.

సామాజిక సేవే లక్ష్యం



బచ్చన్నపేట: సమాజ సేవే లక్ష్యంగా శిరం శెట్టి రాజమ్మ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసామని శిరం శెట్టి రాములు అన్నారు. పుట్టిన ప్రతి మనిషి గిట్టక మానడని సొంత ఊరుకు కొంత మేరకు సహాయం చేయాలని ఉద్దేశ్యంతో అందించిన వైకుంఠరథాన్ని గ్రాస్తులతో కలిసి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ట్రస్టు సభ్యులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు యాదగిరి, రాజు, మేఘమాల, కరుణ, మాజీ సర్పంచ్ గట్టు మంజుల మల్లేషం, మాజీ ఎంపీటీసి మామిడి అరుణ ఐలయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలుంటే తెలపండి

చిల్పూరు: విద్యుత్ పరంగా ఏమైనా సమస్యలుంటే తెలపాలని స్టేషన్‌ఘన్‌పూర్ ట్రాన్స్‌కో డీఈఈ గడ్డం గణేశ్ అన్నారు. మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన నాయకులు పోలేపల్లి రంజిత్‌రెడ్డి, నామాల మల్లేషం, పసుల వెంకటేష్, ఊరడి సతీష్‌లు సోమవారం డివిజన్ కేంద్రంలో డీఈఈని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మల్కాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలని వినతి

లింగాలఘణపురం: మండలంలోని కళ్లెం డబుల్‌బెడ్రూం ఇళ్లలో నివాసం ఉంటున్న పేదలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి కరుణాకర్ కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ వినయలతకు వినతి పత్రం అందజేశారు. మండల నాయకులు తూటి దేవదానం,బాబు, సుల్తానా, మేరీ, లావణ్య, సుజాత, లీలావతి, లక్ష్మి, యాదమ్మ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షాబుసేన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, సోమవారం బాధిత కుటుంబానికి గ్రామ నాయకులు పోలేపల్లి రంజిత్‌రెడ్డి, ఊరడి సతీష్, పశుల వెంకటేష్, నామాల మల్లేషంలు ఆర్థికసాయం అందజేశారు. షాబుద్దీన్, సమీర్, అన్వర్ ఉన్నారు.

‘ఉప ఎన్నికలపై బీఆర్ఎస్ నాయకుల భ్రమ’

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ నాయకులు భ్రమ చెందుతున్నారని కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ ఇన్‌చార్జ్ కొలిపాక సతీష్ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావని, కేవలం అది బీఆర్ఎస్ నేతల భ్రమ మాత్రమే అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ పార్టీలోకి చేర్చుకోలేదా అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తొమ్మిదిన్నర సంవత్సరాలు ఏమి ఒరగబెట్టారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు చవకబారు ఆరోపణలు మానుకోవాలని, అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉద్యమకారులకు గుర్తింపు

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే తెలంగాణ సాధన ఉద్యమకారులకు గుర్తింపు లభిస్తుందని ఉస్మానియా విశ్వవిద్యాలయ జేఏసీ వ్యవస్థాపకులు ఇప్ప పృధ్వీరెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ బీసీ కమిషన్ సభ్యురాలిగా ఎన్నికయిన బాలలక్ష్మికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. యువజన నాయకుడు కరికే విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఇంటి ఎదుట ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామంలోని 12వ వార్డులో తన ఇంటి ఎదుట ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని వేరే చోటకు మార్చాలని కలకొల్ల సుధాకర్ ట్రాన్స్‌కో అధికారులను కోరాడు. సోమవారం సుధాకర్ మాట్లాడుతూ ఇంటి ఎదుట ఉన్న 11కేవీ సిమెంట్ స్తంభం పగుళ్లు వచ్చి ప్రమాదకరంగా మారిందని తెలిపారు. స్తంభం వలన కుటుంబానికి ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోకముందే వేరే చోటకు మార్చి తమను ఆదుకోవాలని కోరాడు.

ఆలయ అభివృద్ధికి విరాళం



నర్మెట: మండలంలోని బొమ్మకూర్ ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి పనులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. కాగా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గద్దల నర్సింగారావు, ఉమ్మడి వరంగల్ జిల్లా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ గద్దల పద్మ ఆలయ కమిటీకి సోమవారం రూ.10 వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీటీసి పండుగ మల్లేష్, ఇట్టబోయిన రమేష్, మహేష్, రవి, కృష్ణయ్య, సురేష్, భరత్, చంద్రమౌళి, రాజు, సంపత్, కరుణాకర్‌లు పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

చేయూత



కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన తాటిపాముల ఉమ కుటుంబానికి 1995–96 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన మిత్రులు సోమవారం ఆర్థిక సాయం అందజేసి చేయూతనందించారు. ఉమ పెద్ద కుమారుడు జగదీష్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది మృతి చెందగా మిత్రులు రూ.30 వేలు అందజేశారు. దామెర నవీన్, మద్దెబోయిన లింగయ్య, నర్మెట్ట శ్రీనివాస్, ముత్యం వెంకటసోములు, నాగరబోయిన సాయిలు ఉన్నారు.